విద్యుత్ ఉండని ప్రాంతాలు

మాదాపూర్ : ఫీడర్ మరమ్మతుల కారణంగా అల్లాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ రాకేశ్‌గౌడ్ తెలిపారు. 11 కె.వి. గాయత్రి నగర్ ఫీడర్ పరిధిలోని వివేకానంద నగర్, పర్వత్ నగర్, గవర్నమెంట్ ఏరియా దవాఖాన ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, 11కె.వి.అల్లాపూర్ ఫీడర్ పరిధిలోని గాయత్రి నగర్, జ్యోతి నగర్, చంద్ర గార్డెన్ ఏరియా ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనున్నట్లు ఆయన తెలిపారు.

ఆగని పగటి వెలుగులు

అల్లాపూర్ : మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో పగటి వెలుగులు ఆగడం లేదు. రాత్రిళ్లు కొన్ని రోడ్లపై స్ట్రీట్ లైట్లు వెలుగకపోవడంతో అంధకారం నెలకొనగా.. కొన్నిరోడ్లలో పగలు వెలుగడంతో కరెంటు వృథా అవుతోంది. సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. పర్వత్‌నగర్‌లో రాత్రిళ్లలో స్ట్రీట్‌లైట్లు వెలుగకపోవడంతో పెట్రోల్ దొంగతనాలు జరుగుతున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీహెచ్‌ఎంసీ డీఈ కడియం స్వప్నను వివరణ కోరేందుకు ఫోన్‌లో ప్రయత్నించగా.. అందుబాటులోకి రాలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి స్ట్రీట్ లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

26న మల్లికార్జున కల్యాణం

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 24 : జగద్గిరిగుట్ట కొండపై ఉన్న మల్లికార్జున ఆలయంలో 26న స్వామివారి కల్యాణం నిర్వహించనున్నారు. సోమవారం నిర్వాహకులు యాదవ సభ రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీందర్ యాదవ్, విజిలెన్స్ ఏఎస్పీ శ్రీనివాస్‌ను ఆహ్వానించారు. కార్యక్రమంలో నిర్వాహక ప్రతినిధులు శేఖర్ యాదవ్, సమ్మయ్య యాదవ్, సత్యనారాయణ, కుమార్ యాదవ్, రాజుయాదవ్, సింహ యాదవ్ , శ్రీకాంత్ పాల్గొన్నారు

'ప్రజావాణి'లో సమస్యల పరిష్కారం



కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 24 : కూకట్పల్లి జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 18 ఫిర్యాదులు వచ్చినట్లు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి 9 , ఇంజినీరింగ్ విభాగానికి 6, రెవెన్యూ విభాగానికి 1, ఎలక్ట్రికల్ విభాగానికి 1, వెటర్నరీ విభాగానికి 1 ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు. మూసాపేట్ సర్కిల్ పరిధిలో నిర్వహించిన ప్రజావాణి లో 3 ఫిర్యాదులు రాగా.. టౌన్ ప్లానింగ్ విభాగానికి 2, ఎలక్ట్రికల్ విభాగానికి 1 ఫిర్యాదులు వచ్చినట్లు డీసీ వంశీకృష్ణ తెలిపారు. కూకట్పల్లి సర్కిల్లో నిర్వహించిన ప్రజావాణిలో 7 ఫిర్యాదులు రాగా.. టౌన్ ప్లానింగ్ 5, రెవెన్యూ విభాగానికి 1, యూసీడీ విభాగానికి 1 ఫిర్యాదు వచ్చినట్లు డీసీ గంగాధర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు ప్రతి సోమవారం నిర్వహించే కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పలు సమస్యలపై ఫిర్యాదులు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24: కుత్బుల్లాపూర్ గాజులరామారం జంట సర్కిళ్ల కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో పలు సమస్యలపై ప్రజలు అధికారులకు ఫిర్యాదులు చేశారు. గాజులరామారం సర్కిల్ పరిధిలో 8, కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో 7 చొప్పున ఫిర్యాదులు అందినట్లు ఉప కమిషనర్లు మల్లారెడ్డి, నరసింహ తెలిపారు.

మియాపూర్ : ప్రజావాణిలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఉపశమనం కల్పిస్తామని చందానగర్ సర్కిల్ డీసీ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సంబంధిత అధికారులు సైతం యుద్ధప్రాతిపదికన సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేసి నివేదికలు అందించాలని ఆదేశించారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా డీసీ వినతులను స్వీకరించారు. పట్టణ ప్రణాళిక విభాగం నుంచి నాలుగు, పన్ను సమస్యపై వినతులను అధికారులతో కలిసి స్వీకరించారు. డీసీ మాట్లాడుతూ.. రికార్డులను నమోదు చేస్తూ సంబంధిత విభాగాల వారి ద్వారా చర్యలకు ఆదేశిస్తున్నామన్నారు. వినతులు అందించిన ప్రజలకు తాము తీసుకున్న పరిష్కార చర్యలను సైతం నివేదిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమం లో ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అధికారులకు పలు సూచనలు చేస్తున్న గాజులరామరం డీసీ మల్లారెడ్డి

మియాపూర్ : చందానగర్ సర్కిల్ కార్యాలయంలో..

వైభవంగా పోచమ్మ ఆలయ వార్షికోత్సవం

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 24 : కూకట్పల్లిలోని పోచమ్మ తల్లి ఆలయ రెండో వార్షికోత్సవాన్ని నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు. సోమవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని పూజలు చేశారు. ప్రజలందరూ చల్లగా ఉండాలని కోరుకుంటూ పూజలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు, గొట్టుముక్కల వెంగళరావు, చిన్నతులసి, సూర్యారావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరామర్శించారు. శనివారం చిన్నపూమాల అబ్బాయి బాలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిన్న వయసులోనే కుమారుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. అతని ఆత్మ కు శాంతిని చేకూరాలని కోరుకుంటున్నాట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

- కేపీహెచ్‌బీ కాలనీ

పాఠశాలను సందర్శించిన కలెక్టర్ గౌతమ్

మియాపూర్ : ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ సందర్శించారు. ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ల్యాబ్‌ను జిల్లా విద్యాధికారి విజయకుమారితో కలిసి ప్రారంభించారు. సిలబస్ వివరాలు అడిగి, చదువు గొప్పతనం వివరించారు. హెచ్ఎం రాధాపద్మజ, పీఎస్ హెడ్మాస్టర్ అనుసూయ, ఏఎం ఓ రవీందర్ రాజు, ఏఏపీసీ స్కూల్ చైర్మన్ దుర్గాభవాని, ఉపాధ్యాయులు మోహన్ రావు, సీతాలక్ష్మి, సిద్దయ్య, విఠల్ గౌడ్,శ్రీనివాస్,కిరణ్మయి, విజయలక్ష్మి, సుధారాణి, గోవిందు, గొడుగు శ్రీనివాస్, రాజశేఖర్ పాల్గొన్నారు.

మార్చ్ 1న మెగా జాబ్ ఫెయిర్

కేపీహెచ్‌బీ కాలనీ : జేఎన్టీయూహెచ్, నిపుణ అండ్ సేవా ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మార్చ్ 1న నిర్వహించే మెగా జాబ్ ఫెయిర్‌ను సద్వినియోగం చేసుకోవాలని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ టి. కిరణ్‌కుమార్ రెడ్డి కోరారు. సోమవారం వర్సిటీలో జాబ్ ఫెయిర్ గోడపత్రికను వైస్‌చాన్స్‌లర్ కిరణ్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, నిపుణ ఫౌండేషన్ డైరెక్టర్ సుభద్రా రాణి మయారాం, ఇండస్ట్రియల్ ఇంటరాక్షన్ అండ్ డైరెక్టర్ ఏ రజిని, డిప్యూటీ డైరెక్టర్ జె.సురేశ్ కుమార్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. వర్సిటీ ఆవరణలో మార్చ్ 1న జాబ్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు, ఐటీ ఫార్మా ఇంజినీరింగ్ ,బ్యాంకింగ్, రిటైల్ తయారీ, మేనేజ్మెంట్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్ ప్రభావంతో ఉద్యోగ రంగం మారుతున్న నేపథ్యంలో నైపుణ్యాల అభివృద్ధి అవసరమైన అంశమని పేర్కొన్నా రు. జాబ్ ఫెయిర్ కు సంబంధించిన మరిన్ని వివరాలకు జేఎన్టీయూహెచ్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమం లో పలు విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న వీసీ కిషన్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు

చికెన్, గుడ్లు తినడం ఆరోగ్యానికి మంచిది

చందానగర్‌లో ఫ్రైడ్ చికెన్, గుడ్లు పంపిణీ చేస్తున్న చికెన్ దుకాణాదారులు

కొండాపూర్ : బర్డ్ ఫ్లూ (పక్షుల జ్వరం) పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సోమవారం చందానగర్ బిస్మిల్లా చికెన్ సెంటర్ వద్ద వెంకటేశ్వర హచరీస్ ఆధ్వర్యంలో వెన్ కాబ్ చికెన్ అండ్ ఎగ్ మేళా నిర్వహించారు. బర్డ్ ఫ్లూ వివరాలు తెలుపుతూ, ఉచితంగా చికెన్ పంపిణీ చేశారు. ఫ్రైడ్ చికెన్, గుడ్లు తీసుకోవాడనికి ప్రజలు బారులు తీరారు. బర్డ్ ఫ్లూపై ప్రజలకు అవగాహన కల్పించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. చికెన్‌ను సరిగ్గా వండి తినడం సురక్షితమని, చికెన్, గుడ్లు తినడం వలన ప్రమాదం ఉండదని వెంకటేశ్వర హచరిస్ వేన్‌కాబ్ నిర్వాహకులు తెలిపారు. ప్రజల్లో భయాన్ని పోగొట్టడానికి, చికెన్ అమ్మకాలను పెంచడానికి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.

శిల్పకళా వేదికలో వార్షికోత్సవం

కొండాపూర్, ఫిబ్రవరి 24 : మాదాపూర్ లోని శిల్పకళా వేదికలో సోమవారం శ్రీవిద్య అభ్యాసన స్కూల్ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అకాడమిక్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అధ్యాపక బృందం, యాజమాన్యం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో సోమవారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 13, వంకాయ 18, బెండ 40, పచ్చిమిర్చి 25, బజ్జి మిర్చి 20, కాకర 35, బీర 35, క్యాబేజి10, ఫ్రెంచ్ బీన్స్ 35, క్యారెట్ 18, కాలీఫ్లవర్ 18, దొండ 40, చిక్కుడు 45, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 17, క్యాప్సికం 35, ఆలుగడ్డ 21, కీరా 18, దోసకాయ 23, సొరకాయ 15, పొట్లకాయ (1) 18, కందగడ్డ 65, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 32, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 7 నుంచి 8, చామగడ్డ 43, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 35, గుమ్మడికాయ 20, నిమ్మకాయలు(12) 40 నుంచి 50, మునగకాయ(1) 8 నుంచి 10, పచ్చి బఠాని 35, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 180, అల్లం 80, వెల్లుల్లి 160, చింతపండు 140, కరివేపాకు 80గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

ఒకేచోట నిర్మాణం..మిగతా చోట్ల అధ్వానం

పైపులైన్ రోడ్డులో నిర్మాణంలోని బ్రిడ్జి

ఔట్‌పోస్ట్ వద్ద కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్లు

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 24 : తాంబూలం ఇచ్చాం.. తన్నుకు చావండి అన్నట్లు ఉన్నది అధికారుల తీరు. జగద్గిరిగుట్టలో అభివృద్ధి పనులతీరు చూస్తే ఔననక తప్పదు. షాపూర్ నగర్ నుంచి జగద్గిరిగుట్టకు హెచ్ఎంటీ ఖాళీ స్థలంలోని 3 కి.మీ. రోడ్డు ఇరుకుగా ఉన్నది. మూడుచోట్ల లోతట్టుగా ఉండి వర్షాకాలం వరద నీరు చేరి సమస్యగా ఉంటుంది. దీనికి పరిష్కారంగా రూ.కోటితో బ్రిడ్జి ని ర్మాణం జరుగుతోంది. నిధులన్నీ ఒకేచోట కేటాయించి మరో రెండు చోట్ల లోతట్టుగా ఉ న్నప్పటికీ వాటిని పట్టించుకోలేదు. కనీసం కల్వర్టులు సైతం వెడల్పు చేయలేదు. రోడ్డు మొత్తం 30 ఫీట్ల వెడల్పు మాత్రమే ఉన్నది రోడ్డు విస్తరణకు ప్రతిపాదించలేదు. ఒకచోట బ్రిడ్జి కట్టడంతో పెద్దగా ప్రయోజనం ఉండదని ప్రయాణికులు అంటున్నారు.నర్సాపూర్ రహదారి నుంచి కూకట్‌పల్లి ప్రాంతానికి ఈ మార్గం ఎక్కువగా వినియోగిస్తున్నందున పూ ర్తిస్థాయిలో పనులు చేయాలని కోరుతున్నారు.

అవుట్ పోస్టు చౌరస్తా విస్తరణలో తీరు..

జగద్గిరిగుట్ట అవుట్ పోస్ట్ చౌరస్తా ఇరుకుగా ఉండడంతో రూ.60 లక్షలు నిధులు మంజూరు చేశారు. విద్యుత్ లైన్ల మార్పిడి, కొంతమేర సిమెంట్ రోడ్లు నిర్మించారు. తొలగించిన విగ్రహాలను మరోచోట ఏర్పాటు చేయకుండా వదిలేశారు. పక్కకు మార్చిన ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణగా ఫెన్సింగ్ కూడా వేయలేదు. చౌరస్తాలో విస్తరించిన రోడ్లకు డివైడర్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఆక్రమణలు తొలగించాల్సి వస్తుందని వదిలేశారు. ఇలా కోట్లాది రూపాయలు కేటాయించినా పెద్దగా ఫలితం ఉండడం లేదని స్థానికులు వాపోతున్నారు. పూర్తిస్థాయిలో పనులు చేయాలని సూచిస్తున్నారు.

ఒక వైపు రోడ్డు వెడల్పు.. మరోవైపు అక్రమ నిర్మాణాలు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పైపు లైన్ రోడ్డు మార్గంలో 80 ఫీట్ల రోడ్డు వెడల్పు కోసం అధికారులు ఒక వైపు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నారు. మరోవైపు అదేమార్గంలో అధికారులకు సవాళ్లు విసురుతూ అక్రమ నిర్మాణదారులు అక్రమంగా వ్యాపార సముదాల కోసం షెడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఎన్‌హెచ్ 44 జాతీయ రహదారి నుంచి జీడిమెట్ల ఇండస్ట్రియల్ మీదుగా షాపూర్ నగర్ నర్సాపూర్ రాష్ట్ర రహదారికి మధ్యన అనుసంధానం చేసే ఈరోడ్డు నిత్యం భారీ వాహనాల రాకపోకలతో ఉంటుంది. మార్గమధ్యలో పైపులైన్ రోడ్డు మార్గంలో నాలా పనులు విస్తరణ కోసం గతంలో నిధులు మంజూరయ్యాయి. ప్రణాళికలు కూడా సిద్ధం చేశారు. ఈ మార్గం 80 ఫీట్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణ పనులు చేపడితే కానీ భవిష్యత్‌లో ఇబ్బందులు లేకుండా రాకపోకలు జరుగుతాయి. అధికారులు ఇప్పటికే రోడ్డు వెడల్పు పనులకు స్థల సేకరణతో పాటు, నిర్మాణాలు కోల్పోయే బాధితులకు నష్టపరిహారంఅందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అధికారులకు అక్కడున్న కొందరు అక్రమ నిర్మాణదారులు సవాలు విసురుతూ అక్రమంగా వ్యాపార సముదాల కోసం షెడ్డు నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారులు వద్దు అని మొరపెట్టుకుంటున్న పెడచెవిన పెట్టడంతో రోడ్డు విస్తరణ పనులకు ఆటంకాలు ఎదురయ్యే పరిస్థితి నెలకొన్నది. ఉన్నతాధికారులు ఈ విషయంలో చర్యలు తీసుకొని స్థానికంగా ఎలాంటి నిర్మాణాలు జరుగాకుండా 80 ఫీట్ల రోడ్డు వెడల్పు పనులు త్వరితగతిన చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

జీడిమెట్ల డివిజన్ పైపులైన్ రోడ్డు మార్గంలో రోడ్డు వెడల్పులో వెళ్లే స్థలంలో చేపడుతున్న అక్రమ షెడ్డు నిర్మాణం

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

కాలనీవాసులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ నరసింహయాదవ్

బాలానగర్, ఫిబ్రవరి 24 : ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. సోమవారం మైత్రివన్ కాలనీ, రామ్ రెడ్డి కాలనీ, నాగిరెడ్డి కాలనీల్లో పర్యటించి కాలనీ వాసుల సమస్యలు తెలుసుకున్నారు. వీధి లైట్లు వెలుగడం లేదని కాలనీవాసులు కార్పొరేటర్‌కు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కోట్లాది నిధులు కేటాయించి భూగర్భ డ్రైనేజీ, రహదారులు, తాగునీరు లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జగన్ రెడ్డి, హనుమంతరావు, మహేశ్, సత్తి రెడ్డి, హరీశ్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు, జర్నలిస్టులు

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 24: జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా కలెక్టరేట్ వద్ద సోమవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అనేక ఒడిదుడుకుల మధ్య వృత్తిబాధ్యతలు నిర్వహిస్తున్నారని, చాలీచాలని వేతనాలతో జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారిందన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడేషన్, హెల్త్ కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్ మాట్లాడు తూ సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వాలుఏండ్ల తరబడి జాప్యం చేస్తున్నాయనారు.జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కోశాధికారి బెలిదే అశోక్ మాట్లాడుతూ ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ వేసి వాదనలువినిపించాలని కోరారు.జిల్లా సహాయ కార్యదర్శి జి.రోజారాణి మాట్లాడుతూ.. మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలని, మహిళా జర్నలిస్టులకు భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.నిరసన అనంతరం ప్రతినిధివర్గం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పటేల్ నర్సింహులు యా దవ్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు గడ్డమీద అశోక్, మల్కాజిగి రి అధ్యక్షులు పబ్బు మల్లేశ్ గౌడ్, ఉప్పల్ అధ్యక్షులు గంజి కృష్ణ, ప్రధాన కార్యదర్శి రామచంద్రమూర్తి, కూకట్‌పల్లి నాయకులు కట్టెల మల్లేశ్, మేడ్చల్ జిల్లాలోని వివిధ నియోజకవర్గాల జర్నలిస్టులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

వివిధ కోర్సుల పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ. శశికాంత్ ఒక ప్రకటన లో తెలిపారు. ఎంఈడీ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలతో పాటు ఎంఫిల్ రిహాబిలిటేషన్ సైకాలజీ పార్ట్ 2 రెగ్యులర్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

ప్రజా సమస్యలు పట్టని కాంగ్రెస్ ప్రభుత్వం

ఘట్‌కేసర్ : ప్రజల ఇబ్బందులు పట్టించుకోని ప్రభుత్వంపై ప్రతి ఒక్కరూ తిరుగుబాటుకు సిద్ధం కావాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అడహాక్ కమిటీ సభ్యులు వేముల సంజీవ గౌడ్ తెలిపారు. ఘట్ కేసర్ పట్టణంలో బ్రిడ్జి నిర్మాణ పనుల వల్ల రవాణా సౌకర్యం నిలిచిపోయి సంవత్సరం గడుస్తున్న ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక పోస్టాఫీసు నుంచి స్పీడ్ పోస్ట్ ద్వారా ఉత్తరాన్ని పంపించారు. ఆయన వెంట స్వచ్ఛంద సేవకుడు బొట్టు సూర్యనారాయణ పాల్గొన్నారు.

బీబీఏ విద్యార్థులకు ప్లేస్మెంట్లు కల్పించాలి

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 24 : బీబీఏ విద్యార్థులకు ప్లేస్మెంట్ అవకాశాలు, వర్సిటీలో వసతి గృహ సదుపాయాన్ని కల్పించాలని కోరుతూ.. యూనివర్సిటీ స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు వర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు రాహుల్ నాయక్, శివకృష్ణ, కాశీనాథ్‌రెడ్డి, వర్ధిన్, నితిన్, బ్రహ్మం, అరవింద్ కుమార్, ధనుంజయ్, తనుజ్, గగన్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.